సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

జగనన్న కాలనీల్లో కంత్రీలు!

- ఇంటికి రూ.20 వేలు చొప్పన వసూలు
- కొప్పర్తి కాలనీ కాంట్రాక్టర్ ఉడాయింపు?!
- ముందుకు సాగని ఇళ్ల నిర్మాణాలు
- సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు

జగనన్న కాలనీల్లో ఖతర్నాక్‌ల హల్‌చల్ నడుస్తోంది. జిల్లాలోని 529 హౌసింగ్ లేఅవుట్ల లబ్ధిదారుకు రూ.1.70 లక్షల చొప్పన మంజూరు చేసింది. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి కేటాయించిన నిధులు సరిపోవడం లేదు. లబ్ధిదారులు నిర్మాణ పనులకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. దీన్ని గ్రహించిన ఆయా మండలాల స్పెషలాఫీసర్లు ఇళ్లను వేగవంతం చేయడంలో భాగంగా కాంట్రాక్టర్లను ఆశ్రయించినట్లు సమాచారం. ప్రభుత్వ కేటాయింపులు సరిపోని నేపథ్యంలో డ్వాక్రాల ద్వారా మరో రూ.60 వేల చొప్పన అప్ప ఇప్పించారు. మూడో వంతు సొమ్మును కాంట్రాక్టర్‌కు అప్పగించారు. సొమ్ము వసూలు చేసుకున్న కాంట్రాక్టర్ ఆర్నెళ్లుగా పత్తా లేకుండా పోవడం ఆందోళన కలిగిస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో 529 లేఅవుట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 1.6 లక్షల గృహాలను మంజూరు చేసింది. 94 వేల ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తమైంది. ఈ ఏడాది డిసెంబర్ చివరి వారం నాటికి జిల్లాలోని 36 మండలాల పరిధిలోని జగనన్న ఇళ్ల కాలనీల్లో 2546 ఇళ్లను ప్రారంభించాలనే ఆదేశాలు జారీ చేసింది. మండలాల వారీగా స్పెషలాఫీసర్లను నియమించింది. లక్ష్యాలను నిర్దేశించింది. ప్రభుత్వం కేటాయించిన రూ.1.70 లక్షలకు అదనంగా డ్వాక్రాలకు రూ.60 చొప్పున అప్పు మంజూరు చేసింది. రూ.20 వేల చొప్పున ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో కడప నగర పరిధిలోని కొప్పర్తి, అలంఖాన్‌పల్లి-1, 2 సచివాలయాల పరిధిలోని జగనన్న ఇళ్ల కాలనీల లబ్ధిదారుల నుంచి ఇద్దరు కాంట్రాక్టర్లకు ముట్ట జెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సుమారు 11 మంది నుంచి 20 మంది నుంచి సేకరించినట్లు సమాచారం. లబ్ధిదారుల నుంచి సేకరించి అదనపు సొమ్ముతో ఇద్దరు కాంట్రాక్టర్లు బేస్‌మట్టాలు నిర్మించకుండా పత్తాలేకుండా పోయినట్లు లబ్ధిదారులు వాపోతుండడం గమనార్హం. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ మాసాల్లో సొమ్మును సేకరించిన అనంతరం కనిపించకపోవడం ఆందోళన నెలకొంది. సొమ్ములు పోగొట్టుకుని ఇళ్ల నిర్మాణ

కొప్పర్తిలోని జగనన్న లేఅవుట్

పనులను చేపట్టక పోవడంతో ఇళ్ల లబ్ధి దారులు సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, స్పెషలాఫీ సర్లు, కౌన్సిలర్లు చుట్టూ తిరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై స్పెషలాఫీసర్లను సంప్రదిస్తే కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు చేయిస్తామని చెబుతున్నారని వాపోవడం గమనార్హం. దీనిపై హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్‌ను ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనాఉంది.

పెద్దదర్గా ఉరుసును విజయవంతం చేయాలి

డిసెంబర్ 6 నుంచి 12 వరకు ఉత్సవాలు
ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

డిసెంబర్ 6 నుంచి 12 వరకు నిర్వహించబోయే అమీన్‌పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా కలిసి కట్టుగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పిలుపునిచ్చారు. బుధ వారం స్థానిక అమీన్ పీర్ దర్గా లోని ముషాయిరా హాల్‌లో అమీన్‌పీర్ దర్గా ఉత్సవాల నిర్వ హణ, ముందస్తు ఏర్పాట్లపై అమీ న్ పీర్ దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ శతాబ్దాల నాటి చరిత్ర కలిగిన ప్రఖ్యాత అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. అన ంతరం ఉరుసు ఉత్సవాల బ్యానర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, నిర్వాహకులు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భారాలు మోపడం తగదు

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలను మోపడం ఆపాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని రాయల్ థియేటర్ ఎదురుగా ఉన్న విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు కట్టపెట్టే ప్రయత్నాలు వేగవంతం చేశారన్నారు. అందులో భాగంగానే స్మార్ట్ మీటర్లు, ప్రీపెయిడ్ మీటర్లు, వ్యవసాయ మోటార్లకు మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలు, రకరకాల పేర్లతో భారాలు వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల కోట్లకు పైగా నష్టాల పేరుతో ప్రజలపై భారాలు వేస్తున్నారన్నారు. ఈ మొత్తాన్ని 36 నెలల కాలంలో వసూలు చేయాలని నిర్ణయించారని తెలిపారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా సబ్ స్టేషన్ల వారీగా ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టి ప్రజల నుంచి పెద్ద ఎత్తున విద్యుత్ బిల్లు వసూలు చేసే విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజానికం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు కామానురు శ్రీనివాసులు రెడ్డి, నగర కార్యదర్శివర్గ సభ్యులు చంద్రారెడ్డి, ఫారూఖ్ హుస్సేన్, మహబూబ్ తార, గోవిందు, జమీల, వసంతకుమారి, వెంకట సుబ్బయ్య, అన్వర్, పాలయ్య, గోపాల కృష్ణయ్య, హరిచంద్రారెడ్డి, షాకీర్, ఎం. అర్. నాయక్, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు

విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్

పోరుమామిళ్ల : విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా జెసి, విద్యాశాఖాధికారులతో కలిసి బి.కోడూరు మండలంలోని మేకవారిపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాల సందర్శించారు. ప్రధానంగా పాఠశాలలో మనబడి నాడు - నేడు ద్వారా కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యసన ప్రక్రియను పరిశీలించి ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించే మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట డిఇఒ దేవరాజు, ఎస్ఎస్ఎ పిఒ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంఇఒ మండల విద్యాశాఖ అధికారి మురళిదేవి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటసుబ్బయ్య, ఒఎస్‌డి రఘునాథ్, ఆర్‌డిఒ వెంకటరమణ , సర్పంచ్ లక్ష్మీనర్సారెడ్డి , ఎంపిటిసి సభ్యులు శేఖర్ రెడ్డి ఉన్నారు.

మల్లీశ్వరిని స్వదేశానికి తీసుకొస్తాం : డిఎస్‌పి

కడప అర్బన్ : కమలాపురం మండలం చెప్పలి గ్రామానికి చెందిన మల్లేశ్వరి ఏజెంట్ల చేతిలో మోసపోయినట్లు తెలిసిందని, ఆమెను స్వదేశానికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం డిఎస్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లీశ్వరి భర్త పెద్దపుత్త సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు కమలాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని తెలిపారు. మూడు సంవత్సరాల తొమ్మిది నెలల కిందట ఈశ్వరయ్య, సాదిక్ ఆలీ, ముంబైలో ఉంటున్న మౌలాలిని కలసి సౌదీలో మంచి ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి మోసం చేశారని చెప్పారు. ఇంతవరకు ఆమె నుంచి ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. ఒక్కసారి ఫోన్లో ఏజెంట్లు మోసం చేశారని భర్త సుబ్బరాయుడుతో మాట్లాడినట్టు తెలిపారన్నారు. ముగ్గురు ఏజెంట్ల పై కేసు నమోదు చేశామని విచారించిన అనంతరము కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వివిధ శాఖల సమన్వయంతో స్వదేశానికి తీసుకువస్తామని పేర్కొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

సజ్జలతో చర్చిస్తున్న ఎంఎల్‌సి అభ్యర్థులు

కడప అర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాల ని ఎంఎల్‌సి అభ్య ర్థులు కల్పలతారెడ్డి, మిట్ట వెంక టగారి రామ చంద్రారెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, లెక్కల జమాల్‌రెడ్డి కోరారు. వారు బుధవారం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రెండు విడతల డిఎలు తక్షణమే చెల్లించాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. గురుకుల, ఎయిడెడ్ ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ పెంపుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. పాఠశాలకు సంబంధించి స్ట్రక్చరల్ సౌండ్ నెస్ సర్టిఫికెట్‌ను అసిస్టెంట్ ఇంజనీర్‌తో లేదా లైసెన్స్ ఇంజనీర్‌తో ఇస్తే సరిపోయేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. గురుకుల, ఏయిడెడ్ ఉపాధ్యా యుల విరమణ వయస్సు 62 సంవత్సరాల పెంచాలని కోరారు.

తీర్పును పునఃసమీక్షించాలి

మాట్లాడుతున్న మాసా కోదండరామ్

కడప అర్బన్ : సుప్రీంకోర్టు ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పై ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరామ్ కోరారు. బుధవారం ఎర్రముక్కపల్లిలోని వేదిక కార్యాలయంలో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థి కంగా బలహీ నవర్గాలు అనే పేరుతో పది శాతం రిజర్వేషన్లు ఆధిపత్య కులాలకు కల్పించడం వల్ల బహుజన సామాజిక వర్గాలకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 9 మంది న్యాయమూర్తులతో కూడిన అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు భిన్నంగా ఉందని పేర్కొన్నారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓబయ్య యాదవ్ సురేంద్ర పాల్గొన్నారు.

ఆర్‌టిసి డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలని నిరసన

కడప అర్బన్ : ఆర్‌టిసి డ్రైవర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని ఎన్ఎంయు కడప రీజియన్ సంయుక్త కార్యదర్శి కె.ఎస్. దాస్, డిపో అధ్యక్షులు జయరాం, కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం కడప డిపో ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌టిసిలో ఒకటవ తేదీ అందరికీ జీతాలు జమ అయ్యాయని, డ్రైవర్లకు రాలేనది తెలిపారు. సాంకేతిక సమస్యలు సాకు చూపడం అవాస్తవమన్నారు. అనంతరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి టి.ఎం. బాషా, వైస్ ప్రెసిడెంట్ పి. ఎల్. రెడ్డి, మల్లేసు, సంయుక్త కార్యదర్శులు శోభారాణి, మూర్తి, రాయుడు, వరదారెడ్డి, మహేష్,షరీఫ్ పాల్గొన్నారు.

అందరూ ఉచిత న్యాయ సేవలకు అర్హులు : జడ్జి

చెన్నూరు : పేద పౌరుల కేటగిరి కిందికి వచ్చే ప్రతి ఒక్కరూ చట్టపరంగా ఉచిత న్యాయ సేవలకు అర్హులని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా కడపలోని న్యాయ సేవా సదన్‌లో, చెన్నూరులోని మండల ప్రజాపరిషత్‌లలో న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించారు. న్యాయ సేవల దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. నిరాశ్రయుల, వృద్ధాశ్రమ, అనాథాశ్రమాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ అక్కడి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జావెన్లీ, ఇఒపిఆర్‌డి సురేష్ బాబు, ఎపిఎం గంగాధర్, ఎంపీపీ సురేష్ యాదవ్, మండల్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, పారా లీగల్ వాలంటరీలు అరుణ కుమారి, వసంతు, కుమారి, లోకేశ్వరి, ప్రజలు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

కడప అర్బన్ : ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలులో బలిజలను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్, కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని హరి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల కిందట సుప్రీంకోర్టు ఇడబ్ల్యూఎస్‌పై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. బలిజ మంత్రులు రిజర్వేషన్లు సాధించకపోగా పవన్ కళ్యాణ్, చంద్రబాబును తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. వైసిపి బలిజల ఓట్లు దండుకుని మోసం చేశారనీ విమర్శించారు. ఇప్పటికైనా మంత్రులు బుద్ధి తెచ్చుకుని బలిజలకు రిజర్వేషన్లు ఇచ్చేలా జగన్ మోహన్ రెడ్డిని ఒప్పించాలని సూచించారు. సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధంమోహన్, సత్య సాయి బాబా, చిట్టెం రామచంద్రయ్య, సుబ్బరామయ్య, సుబ్బరాయుడు, రాఘవ పాల్గొన్నారు.

నేడు సిపి బ్రౌన్ జయంతి

కడప అర్బన్ : 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 224 జయంత్యుత్సవాన్ని గురువారం ఉదయం 10.30 గంటలకు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించనున్నామని బాధ్యులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా, పుస్తకావిష్కర్తగా వైవీయూ విసి సూర్యకళావతి, సభాధ్యక్షులుగా ప్రముఖ కథారచయిత సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని, విశిష్ట అతిథిగా రిజిస్టర్ ఆచార్య దుర్భాక విజయ రాఘవ ప్రసాద్, ప్రధాన వక్తగా ఎస్ వియు అధ్యయన శాఖ రిటైర్డ్ ఆచార్యులు మేడిపల్లి రవికుమార్, ఆత్మీయ అతిథులుగా అసిస్టెంట్ కమిషనర్ మోరంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గౌరవ అతిథులుగా మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు (బద్వేలు), పుట్టపర్తి సాహిత్య పీఠం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం (ప్రొద్దుటూరు) పాల్గొంటారని తెలిపారు.

హెచ్ఐవి పట్ల అవగాహన అవసరం

కడప అర్బన్ : హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్ కె ఖాదరవల్లి పేర్కొన్నారు. బుధవారం ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు ఆర్ట్స్ కళాశాలలో జిల్లాస్థాయి రెడ్ రిబ్బన్, యూత్ అవేర్నెస్ మాస్టర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి పరీక్షలు ప్రతి ఒక్కరూచేయించుకోవాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారి భాస్కర్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలు వీడి, భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డిఐఎస్ ప్రసాద్, ప్రిన్సిపల్ రవీంద్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ అయ్యవారి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను అడ్డుకున్న తహశీల్దార్

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పోరుమామిళ్ల రూరల్

అక్రమ కట్టడాలపై ఆరా తీస్తున్న తహశీల్దార్

'ప్రభుత్వ భూములను రక్షించండి' అంటూ వంక పోరంబోకు భూమిని ఆక్రమణ విషయాన్ని ప్రజాశక్తి ప్రచురించిన వార్తకు స్పందించిన తహశీల్దార్ విజయకుమారి, విఆర్ఒ రామలక్షుమ్మ, సర్వేయర్ జానీ బుధవారం ఆక్రమణకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ నిర్వహిస్తున్న అక్రమ కట్టడాలను అడ్డుకున్నారు. సర్వేనెంబర్ 108/6లోని ప్రభుత్వ భూమిని పరిశీలించి ఒక సెంటు భూమి కూడా దురాక్రమానికి గురి కాకుండా చూస్తామని తెలిఆపరు. ఇదే సందర్భంలో420 సర్వే నెంబర్ రంగసముద్రం, గ్రామపంచాయతీ పొలంలో పోరుమామిళ్ల - మైదుకూరు రోడ్డు బ్రిడ్జి పక్కన అక్రమంగా ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న సిమెంట్ కల్వర్టు నిర్మాణాన్ని తహశీల్దార్ దగ్గరుండి ధ్వంసం చేయించారు. ఇది ప్రభుత్వ స్థలం ఇక్కడ ఎవరూ కట్టడాలు చేపట్టరాదని సూచించారు. నిర్మాణాలు జరిపితే కేసులు బనాయించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కల్వర్టు దగ్గర నిర్మాణాలు చేపట్టే ముందు హద్దులు నిర్ణయించుకొని, తహశీల్దార్ అనుమతి తీసుకోవాలని చెప్పారు.

భిన్నత్వంలో ఏకత్వం కాంగ్రెస్ సిద్ధాంతం : పిసిసి

ప్రజాశక్తి - కడప



సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం భిన్నత్వంలో ఏకత్వం అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా కార్యాలయంలో బుధవారం యూత్ కాంగ్రెస్‌కు సంబంధించి ఎన్నికల ప్రక్రియ గురించి జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో అనుబంధ సంఘాలు, సెల్స్, ఉన్నప్పటికీ అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దానికి పని చేస్తాయన్నారు. ఎన్నికల ప్రక్రియ గురించి వివ రించడానికి జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్ గోపాలకృష్ణ యూత్ కాంగ్రెస్‌కు సంబ ంధించిన ఎన్నికల ప్రక్రియ గురించి నియమాలిని వివరించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ యువతి, యువకులకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకువస్తామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. నరేంద్ర మోడీ ఏమి మేలు చేశారని రాష్ట్రానికి వస్తున్నాని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర నాయకులు బండి జకరయ్య, నజీర్ అహ్మద్, సత్తార్, వెంకటరమణారెడ్డి, చార్లెస్, విజయ్‌కుమార్, ఆరిపుల్లా, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, చంద్రశేఖర రెడ్డి, లక్ష్మయ్య, బాబు, శివ, ప్రసాద్ గౌడ్, ఓబులే ష్ , గంగాధర్, సాదికలి, శ్యామలాదేవి, ఎరుకలయ్య, ప్రసాద్, సాంబశివుడు, మధు రెడ్డి, అరుణ , మల్లిక బేగం, రసూల్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కడప అర్బన్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని యోగి వేమన విశ్వవిద్యాలయం సమన్వయకర్త డాక్టర్ ఎ. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం యోగి వేమన విశ్వవిద్యాలయం లో 'నేస్తం ఫౌండేషన్', మహేంద్ర ఫైనాన్స్ సహకారంతో ఎన్ఎస్ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ కలుషితమవుతున్న పర్యావరణాన్ని మొక్కలను నాటడం ద్వారా కాపాడాలని కోరారు. ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ మీన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వంద మొక్కలు నాటామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరామిరెడ్డి, వాలంటీర్లు, మహేంద్ర ఫైనాన్స్ ఉద్యోగులు ఉపేంద్ర, భాస్కర్ రెడ్డి, రామోజునేయులు రెడ్డి, శ్రీకాంత్, నాగేంద్ర, వెంకటేశ్వర్లు, రాజు, భార్గవ్ , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉర్దూ భాషకు పూర్వ వైభవం

చెన్నూరు : ఉర్దూ భాషకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మండల కో - ఆప్షన్ సభ్యులు వారీష్ అన్నారు, బుధవారం చక్కెర చెట్టు వద్ద ఉన్న ఉర్దూ పాఠశాలలో ప్రపంచ ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు, తరువాత ఉర్దూ భాషకు ఎంతో ప్రాధాన్యత ఉండేదని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉర్దూ భాషలు రెండవ అధికార భాషగా తీసుకురావడం ఎంత సంతోషకరమన్నారు. డాక్టర్ అల్లా మహమ్మద్ ఇక్బాల్, ప్రముఖ ఉర్దూ రచయితనే ఉర్దూ రచయితనే కాకుండా, ఆయనలో మహా కవి దాగి ఉన్నారని, ఉర్దూ భాషకు ఎంతో ఎంతో ప్రాముఖ్యతను సంపాదించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో, మైనార్టీ నాయకులు హస్రత్, రఫీక్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌తోనే బిసిలకు న్యాయం

కడప : కాంగ్రెస్‌తోనే బిసిలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి నాయకులు బండ ఎరుపులయ్య, కణతల ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల వారికి పెద్ద పీట వేసిందని చెప్పారు. రాష్ట్రంలో, కేంద్రం లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

కేన్సర్ పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప

కేన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే బాధ్యత విద్యార్థులు, యువత తీసుకోవాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నూరి ప్యారీ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జి. రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నూరి పర్వీన్ కేన్సర్‌వ్యాధి ఎలా వస్తుంది, రాకుండా ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి పట్ల విద్యార్థులు సమాజంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి. శివరామకృష్ణ, డాక్టర్ ఏ. నాగరాజు, డాక్టర్ వై. సావిత్రి, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైవీయూకు న్యాక్ ఏ గ్రేడ్

ప్రజాశక్తి - కడప అర్బన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విసి

యోగి వేమన విశ్వ విద్యాలయానికి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడి టేషన్ కౌన్సిల్ (న్యాక్) 3.13 సిజిపిఏతో 'ఏ' గ్రేడ్ లభించింది. ఈ సందర్భంగా సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం లో బుధవారం విసి సూర్య కళావతి విలేకర్లతో మాట్లాడుతూ ఈ సందర్భంగా వి సి మాట్లాడుతూ న్యాక్ బృందం ఈనెల 2 నుంచి 4 వరకు విశ్వవిద్యాలయాన్ని సందర్శించిందని తెలిపారు. విశ్వ విద్యాలయంలో జరిగే పరిశోధన, నూతన ఆవిష్కరణలు, కరిక్యులం, బోధన, సరికొత్త విధానాల అమలు, మౌళిక సదు పాయాలు, విద్యార్థుల, అధ్యాపకుల నైపణ్యతలు, ప్రామాణికత, విశ్వవిద్యాలయ సమగ్ర ప్రగతిని కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి ర్యాంకు కేటా యించిందని తెలిపారు. ఇది సమష్టి కృషి ఫలితమని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ విజయ రాఘవప్రసాద్, ఐక్యూ ఎసి కీలక సభ్యులు డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ సుభోష్ చంద్ర, డాక్టర్ విజ యలక్ష్మీ, మాధవి, అనుప్రసన్న, బ్రౌన్ గ్రంథాలయ బాధ్యులు డాక్టర్ మూల మల్లికార్జున్‌రెడ్డి, టి.సురేశ్ బాబు పాల్గొన్నారు

ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు : ఎస్‌పి

కడప అర్బన్ : ప్రొద్దుటూరు నెహ్రూ రోడ్డులో ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్టు చేశామని ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు బస్టాండ్ వద్ద నేరస్తులు వెంకటేష్, మస్తాన్‌వలీని పోలీసు అరెస్ట్ చేశారని తెలిపారు. వీరి వద్ద నుంచి 250 గ్రాములు బంగారు సొత్తులు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐ యుగంధర్, త్రీ టౌన్ సిఐ నారాయణ యాదవ్, ఎస్ఐ కృష్ణంరాజు నాయక్, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. రివార్డులు అందజేశారు.

స్వస్థలం చేరిన మహిళలు



ఎన్ఆర్‌టిఎస్ సభ్యులతో బాధిత మహిళ

కడప : ఎపిఎన్ఆర్‌టిఎస్ సహకారంతో మహిళలు తమ స్వస్థలానికి చేరినట్లు సంస్థ డైరెక్టర్ బీహెచ్. ఇలియాస్ తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా గణపవరానికి చెందిన కొండేటి సత్యవతి, అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన గొల్లా ఈశ్వరమ్మ ఇరువురు మహిళలు కొనేళ్ల నుంచి జీవనోపాధి కోసం కువైట్‌కు వెళ్లారు. అక్కడ పని దొరక్క నానా ఇబ్బంది పడుతూ అకామా లేని కారణంగా స్వదేశానికి వచ్చేందుకు వీలులేని పరిస్థితిలో ఉన్నారు. ఈనేపథ్యంలో వారు సంస్థ రీజినల్ కో-ఆర్డినేటర్ (కువైట్) నాయిని మహేశ్వర రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి కువైట్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి ఇద్దరినీ స్వదేశానికి పంపారు. ఈ సందర్భంగా మహిళలు సంస్థ డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

కడప : ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆశా రేఖ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నెమలి నాగవేణి సూచించారు. బుధవారం ఆశా రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని తారకరామ నగర్‌లో వంకకు దగ్గరగా నివసిస్తున్న నిరుపేదలకు పారిశుధ్యం పై డప్పు వాయిస్తూ వినూత్న పద్ధతిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి పొడి చెత్తల నిర్వహణ, తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అక్కడ గమనించిన కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్‌సి సర్టిఫిట్ కోసం వినతి

కడప : బేడ బుడగ జంగం కులస్తులకు ఎస్సీ సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరుతూ కడపకు వచ్చిన కేంద్ర మంత్రి నారాయణస్వామికి బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు ఎం జమ్మయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో రోజుల నుంచి తమ కులానికి ఎస్‌సి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రికి వినతి పత్రం సమర్పించిన వారిలో కె. లక్షుమ్మయ్య డి కార్తీక్ స్వామి, ఎం శ్రీను, డి రాముడు, జంపు కృష్ణ ఉన్నారు.

పాఠశాలలో రంగవల్లి పోటీలు

కలసపాడు : స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా బుధవారం రంగులతో కూడిన ముగ్గుల పోటీలను ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు కార్యక్రమంలో కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ బయటే తాత్కాలిక దుకాణాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో ఆధునీకరణ పనులు పూర్తి అయ్యేవరకు తాత్కాలికంగా దుకాణాలను మార్కెట్ బయట ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ కోరారు. ఆ మేరకు బుధవారం ఆయన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి కూరగాయల దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తాత్కాలికంగా కూరగాయల దుకాణాలు మార్కెట్ బయట ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ డిఇ గురప్ప యాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దుకాణాదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎంపిపి

ప్రజాశక్తి - వేంపల్లె

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిపి లక్ష్మీగాయత్రి సిఐ వెంకటేశ్వర్లును కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ వెంకటేశ్వర్లును బుధవారం ఎంపిపి సత్కరించారు. ఎంపిపితోపాటు ఎస్‌సి సెల్ మండల కన్వీనర్ జయరాం ఉన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా ప్రతినిధుల సహకారం కూడా ఉండాలని సిఐ కోరారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గ్రామాల్లో ఘర్షణలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత ప్రజాప్రతినిధులు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రామాంజనేయులు, సాయి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సిఐ వెంకటేశ్వర్లును సత్కరించిన ఎంపిపి లక్ష్మీగాయత్రి

తడి చెత్తతో కంపోస్ట్ తయారీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రతి ఇంట్లో తడి చెత్త ద్వారా కంపోస్ట్ తయారు చేసుకోవచ్చని జమ్మలమడుగు నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా సూచించారు. పట్టణంలోని 18వ వార్డు బాలాజీ హైస్కూల్లో బుధవారం విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందరి ఆరోగ్యం కోసం ఆర్గానిక్ కూరగాయలను ఇంట్లో పండించుకునేందుకు తడి చెత్త ద్వారా కంపోస్ట్ ఎరువును తయారు చేసుకోవచ్చని సూచించారు. తద్వారా మనందరికీ అనేక ప్రయోజనాలు చేకూరుతాయని వివరించారు. ప్రజలందరూ తడిచేతను తమ ఇళ్లల్లో కంపోస్టు తయారు చేసుకుని పర్యావరణాన్ని రక్షించి స్వచ్ఛ జమ్మలమడుగు మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా

శాశ్వత ఉద్యోగులుగా అవకాశమివ్వాలి : టిడిపి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఆర్‌టిపిపిలో 15 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారందరికీ శాశ్వత ఉద్యోగులుగా అవకాశం కల్పించాలని టిడిపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి కోరారు. ఆ మేరకు వారు బుధవారం ఆర్‌టిపిపిలో సిఇకి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరులో ఎపిపిడిసిఎల్‌లో పని చేస్తున్న 39 కాంట్రాక్ట్ కార్మికులను జిఒ 163 అమలు పరుస్తూ పదోన్నతి కల్పిస్తూ ఆర్‌టిపిపిలో జూనియర్ అసిస్టెంట్‌గా అవకాశమివ్వడం బాధాకరమన్నారు. ఇక్కడే కొన్నేళ్లుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న వారికి జిఒ 163ను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. వెంటనే ఆ 39 మందిని తొలగించి వారి స్థానంలో కాంట్రాక్ట్ కార్మికులను తీసుకోవాలన్నారు. భూ నిర్వాసితులకు మాత్రమే కాకుండా జిఒ 163ని ఎపి జెన్‌కోలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ భేషరతుగా అమలుచేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆ నాడు ప్రతిపక్షంలో తన పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి. నాయకులు కుతుబుద్దీన్, మోహన్‌రెడ్డి, వీరారెడ్డి, పులి సుధాకర్ రెడ్డి. జగదీశ్వర్ రెడ్డి. మనోహర్, భూ నిర్వాసితులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

ఆర్‌టిపిపి సిఇకి వినతిపత్రమిస్తున్న టిడిపి నాయకులు

శనగ పంటపై అడవి పందుల స్వైరవిహారం

మొలక దశలోనే పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

ప్రజాశక్తి - వేంపల్లె

రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన బుడ్డ శనగ పంటపై అడవి పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వీటి బెడదతతో రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలోని కత్తులూరు గ్రామంలో రబీ సీజన్‌లో దాదాపు వంద ఎకరాల్లో బుడ్డ శనగ పంటను 20 రోజుల క్రితం సాగు చేశారు. కత్తులూరు గ్రామ సమీపంలో కొండలు ఉండడంతో అడవి పందులు పంటలపై రాత్రివేళల్లో దాడులు చేస్తున్నాయి. అవి పంటలను నాశనం చేస్తుండడంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. రాత్రి సమయంలో అడవి పందులు గుంపులుగా వచ్చి పంటను తినేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. శనగ పంట మొలక దశలోనే పంటను నాశనం చేస్తున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగుకు ప్రస్తుతం ఎకరానికి రూ.10 వేలు ఖర్చు చేసినట్లు రైతులు తెలిపారు. కత్తులూరు గ్రామానికి చెందిన రఘునాథ్‌రెడ్డి, సిద్దయ్య, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, రెడ్డయ్య పంటలపై అడవి పందులు దాడి చేస్తున్నాయని వారు తెలిపారు. బుడ్డ శనగ పంటతోనైన కొంత మేర ఆర్థికంగా ఉపశమనం పొందవచ్చు అనుకున్నామని, ప్రస్తుతం అడవి పందుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు బాగా పడడంతో పంటలను సాగు చేసినప్పటికి మొలక దశలోనే వన్యప్రాణులతో రైతులు అవస్థలు పడుతున్నారు. పంటలను రక్షించుకోవాలంటే వాటితో రైతులకు పెద్ద సమస్యగా మారింది. పొలాల్లోనే రాత్రి పూట జాగారం చేయాల్సిన దుస్థితి నెలకొందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవులు పలచబడడంతోనే వన్యప్రాణులు ఆహారం కోసం పంటలపై పడుతున్నాయని తెలిపారు. వ్యవసాయ, అటవీశాఖ అధికారులు వన్యప్రాణుల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపరిహారం మంజూరు చేయాలని పలువురు బాధిత రైతులు కోరుతున్నారు.

అడవి పందులతో అవస్థలు

సాగు చేసిన పంటలను అడవి పందులు నాశనం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అప్పులపాలవుతున్నాం. దాదాపు 20 ఎకరాల్లో శనగ పంటలను సాగు చేశాను. ఎకరాకు రూ.10 వేలు ఖర్చు చేశాను. పంట మొలక దశలోనే అడవి పందులు నష్టం కలిగించాయి. అధికారులు అడవి పందుల వల్ల దెబ్బ తిన్న పంటను పరిశీలించి పరిహారం మంజూరు చేయాలి.

- రఘునాథ్ రెడ్డి, రైతు, కత్తులూరు

ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం : ఎంపీ

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ ఏడాదిలోగా పూర్తి చేసి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా రూ.25 లక్షలతో నిర్మించిన ఉద్యానశాఖ భవనాన్ని బుధ వారం ఎంపీ ప్రారంభించి, పనస మొక్కలను నాటారు. అలాగే హెల్త్ విలేజ్ క్లినిక్ భవనాన్ని, సచివాలయం-4 భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. దాదాపు రూ.45 లక్షలతో నిర్మించనున్న చింతలమడుగుపల్లె సహకార సోసైటీ భవనానికి భూమిపూజ చేశారు. వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిజిటల్ ల్యాబ్‌ను అవినాష్‌రెడ్డి ప్రారభించారు. డ్రిప్ పరికరాల పత్రాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వేంపల్లెను విద్యాహబ్‌గా మారుస్తామని పేర్కొన్నారు. డ్రిప్ పరికరాల కోసం రైతు భరోసా కేంద్రాల్లో రైతులు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. పులివెందుల నియోజకవర్గంలో 1,800 మంది రైతులకు డ్రిప్ పరికరాలు అందజేసినట్లు చెప్పారు. అనంతరం ప్రజల నుంచి ఎంపీ అర్జీలను స్వీకరించారు.

భూమిపూజలో ఎంపీ, ఎంపీపీ, అధికారులు

డిసెంబర్‌లోగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు

పులివెందుల, వేంపల్లె జర్నలిస్టులకు డిసెంబర్ నెల ఆఖరి నాటికి ఇంటి స్థలాలను కేటాయిస్తామని ఎంపీ అవినాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. తమకు ఇళ్ల స్థలాలు కావాలని వేంపల్లెకు విచ్చేసిన ఎంపీని జర్నలిస్టులు కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ హామీ ఇచ్చారు. పులివెందుల, వేంపల్లె జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు లే అవుట్లు వేయాలని ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డిని ఎంపీ ఆదేశించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మీగాయత్రి, సర్పంచు రాచినేని శ్రీనువాసులు, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, హజ్‌హౌస్ డైరెక్టర్ మునీర్, కాణిపాకం దేవస్థానం డైరెక్టర్ గోగుల కొండయ్య, డిసిసి సిఇఒ రాజేంద్రకుమార్, ఎపిఎంఐపి పీడీ రవీంద్ర నాథ్‌రెడ్డి, ఉద్యానవన శాఖ డిహెచ్ఒ మైకల్‌రాజు, పిఆర్ డిఇ రవిచంద్రారెడ్డి, ఎపిడి సదాశివరెడ్డి, గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు రవిశంకర్ గౌడ్, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డి, వైసిపి నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

చాపాడు : సీమంతం నిర్వహిస్తున్న బద్రిపల్లె సర్పంచ్ దంపతులు

ప్రజాశక్తి - చాపాడు

గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకుంటూ రక్తహీనత లేకుండా చూసుకోవాలని వైద్యాధికారి రాజేష్ సూచించారు. స్థానిక పిహెచ్‌సిలో బుధవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణుల కోసం అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం పొందాలన్నారు. వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తల్లిబిడ్డ సంరక్షణ కార్డులో నమోదు చేయించుకోవాలన్నారు. టిడిపి యువ నాయకులు పుట్టా మహేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా గర్భిణులకు బద్రిపల్లె సర్పంచ్ దంపతులు గుత్తి మల్లేశ్వరి, వీరనారాయణ యాదవ్ సీమంతం నిర్వహించి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారిని వైద్యసిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో వైద్యురాలు శ్రీవాణి, అంగన్వాడీ సూపర్వైజర్ సుబ్బరత్నమ్మ, సూపర్‌వైజర్ సరస్వతి, కంటి వైద్యులు రఘురామిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి మేకల బాబు, పార్వతీనగరం కళాకారుడు కొండపల్లి శేషగిరి, సిబ్బంది భాస్కర్, రమేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు సురక్షితం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రభుత్వాసుపత్రుల్లో కాన్పులు సురక్షితమని కామనూరు పిహెచ్‌సి డాక్టర్ హనీఫ్‌బాబా పేర్కొన్నారు. పిహెచ్‌సిలో బుధవారం డాక్టర్ హనీఫ్‌బాబా ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు గాయత్రి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కందుల సుమిత్ర గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. గోపవరం ఉప్పాగులో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో హనీఫ్ బాబా సేవలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు,104 డాక్టర్ సుబ్రహ్మణ్యం, హెచ్ఇ శోభారాణి, సూపర్‌వైజర్ వర ప్రసాద్, చంద్రకళ, సిహెచ్ఒలు గౌతమి, గంగా భవాని, పూజ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు భోజన వసతి కల్పించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైసిపి ప్రభుత్వంలో అర్హులను వెతికి మరీ లబ్ది చేకూరుస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. గోపవరం పంచాయతీ యానాది కాలనీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేసిందన్నారు. కార్యక్రమంలో గోపవరం సర్పంచు మోషే, ఉప సర్పంచు బీరం రాఘవేంద్రారెడ్డి, ఎంపిపి సానబోయిన శేఖర్, వైస్ ఎంపిపి దస్తగిరిరెడ్డి, ఎంపిటిసిలు బూసం రవీంద్రనాథ్, మహేశ్వరరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాషా, మాజీ సర్పంచు దేవి ప్రసాద్ రెడ్డి, మేరీ, రాజశేఖర్ పాల్గొన్నారు.

4వ వార్డులో రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు వైఎంఆర్ కాలనీలోని పెద్దమ్మచెట్టు దగ్గర బుధవారం రూ.60 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి భూమి పూజ చేశారు. వార్డు సచివాలయాలకు సంబంధించి రూ.20 లక్షలు, జనరల్ ఫండ్ కింద రూ.40 లక్షలతో రోడ్డు, కాలువల విస్తరణ పనులను చేపట్టనున్నారు. కార్యక్రమంలో చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, స్థానిక కౌన్సిలర్ వరకుటి ఓబుల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బుక్‌లెట్‌ను మహిళకు ఇస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

మహారాజరాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు: కడప

జి.ఓ.పి.నెం.46/2022

శ్రీమతి నరసాపురం అరుణకుమారి, భర్త లేట్ నరసాపురం చిన్న రెడ్డయ్య, హిందూ, వయస్సు 46 సంవత్సరములు, రిసైడింగ్ ఆట్ డోర్ నెం.2/65, మోహిద్దిన్సాహెబ్ పల్లి, శకరాజుపల్లి, సిద్దవటం మండలం, కడప జిల్లా.

...పిటీషనర్

వర్సెస్

నిల్ ...రెస్పాండెంట్స్

బహిరంగ ప్రకటన

పిటిషనర్ అయిన శ్రీమతి నరసాపురం అరుణకుమారి గారు పై రాజశ్రీ గారి కోర్టులో దాఖలు చేసిన తన మూడవ కుమార్తె కీర్తన, మైనర తరపున గార్డియన్‌గా అనుమతి కోరుతూ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని యన్.రంగా రెడ్డయ్య తండ్రి యన్. బాలయ్య గారికి విక్రయ అనుమతి కొరకు వేసిన పిటీషన్ జి.ఓ.పి.నెం.46/2022 పై కోర్టులో 23.11.2022వ తేదీన వాయిదా కలదు. కనుక షెడ్యూలు దాఖలా అస్తికి సంబంధించి ఎవరికైనా ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నయెడల మీరు స్వయంగా కాని వకీలు ద్వారా కానీ పై రాజశ్రీ గారి కోర్టులో 23.11.2022వ తేదీన ఉదయం గం॥ 10.30నిఎం కు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియ జేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

కడప డిస్ట్రిక్ట్, కడప సబ్ డిస్ట్రిక్ట్, కడప మండలం, చిన్నచౌకు గ్రామ పంచాయతీలో ఉన్న శంకరాపురం, డోర్ నెం. 6/46 6-2 రేకుల షెడ్డు మరియు ఖాళీ జాగా వివరములు:- సర్కారు పుంజి డి.నెం.40/2ఎ1 రు య.2.50 సెంట్లు పైకి య.0.50 సెంట్లు పైకి గల ప్రస్తుత కొలతల ప్రకారము య.0.06 సెంట్లు 671 చ. లింకులు ఈ పైకి దక్షిణ దిశన య.0.03 సెంట్లు 335 చ. లింకులు లేక 0.013 హెక్టార్లు గల జాగాకు హద్దులు:- తూర్పు : రోడ్డు, పడమర : పీరాన్సాబ్ గారి ఇల్లు, ఉత్తరం : ఈ దినం నరసాపురము రంగా రెడ్డయ్య గారికి నేను విక్రయించిన 6/466-1 రు హవేళి మరియు బిడువు జాగా, దక్షిణం : పేర్నిపాటి విజయమ్మ గారి ఇల్లు.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

జి. నరసింహరాజు

అడ్వకేట్ ఫర్ పిటీషనర్, కడప.

IN THE COURT OF THE HONBLE 1SST ADDITIONAL DISTRICT JUDGE : KADAPA

E.P.NO: 185 OF 2022 IN O.S.NO: 142 OF 2014

DARISA NAGEESWARA RAO, Son of late Darisa Pullaiah, Hindu, aged about 68 years, Business, residing at Door No: 17/386, B.K.M. Street, Kadapa city.

...PETITIONERS/D.HR

Vs

TANGATURI SUBHASH CHANDRA BOSE, Son of TangaturiChinna Subbaiah, Hindu, aged about 55 years, Business,residing at Door No: 20/1040, Co-operative Colony,Kadapa City.

...RESPONDENT/J.DR

NOTICE TO RESPONDENT/J.DR UNDER ORDER 21 RULE 22 C.P.C

Where as the Plaintiffs herein filed the E.P against you being theRespondent/J.Dr to realize the E.P amount by way attaching the saleamount lying in E.P.NO: 201 OF 2018 IN O.S.NO: 314 OF 2015 on the file of HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE'S COURT, KADAPA and the said E.P stand posted on 14-11-2022 for your appearance therelore you being the Respondent/J.Dr here by instructed to appear before the Hon'ble courton 02-12-2020 at 10-30 A.M sharp personaly or thrgh an Advocate,failing which the matter will be decide as Ex-parte.

//By Order of the Hon'ble Court//

S.MD.KHALEEL GHOUSE & P.ABBAS KHAN,

Advocates For Petitioner/D.Hr.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ఎర్రగుంట్ల : మండలంలోని చిలమకూరు గ్రామం ఇందిరా కాలనీలో ఉండే ఎంపిపి (దళితవాడ) స్కూల్‌లో సాయిబాబా ట్రస్ట్ వారి ఆర్థిక సాయంతో యర్రగుంట్ల పీపుల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీపుల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు కేశిగారి చలమయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి విద్యాబుదులతో భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో నిలబడాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు సుకన్య మేరీ, స్వర్ణ మహిళా మండలి డైరెక్టర్ వి.మోహన్, పీపుల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు సహదేవుడు పాల్గొన్నారు. పుస్తకాల పంపిణీ చేసిన పీపుల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీకి, సాయిబాబా ట్రస్ట్ హాంకాంగ్ వారికి ఉపాధ్యాయురాలు సుకన్య మేరీ కృతజ్ఞతలు తెలిపారు.

నోట్ పుస్తకాలతో విద్యార్థులు

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు కడప AT ప్రొద్దుటూరులో

M.V.O.P.NO: 77/2019

ఆర్.లక్ష్మీదేవి, W/o చిన్న ఎల్లయ్య, హిందూ, 48 సం॥లు, డోర్‌నెం.5/7-B, బిస్మిల్లా బాదర గ్రా॥, హనుమనగుత్తి, ఎర్రగుంట్ల మం॥, కడప జిల్లా.

...క్లయిమెంటు

Vs

ఎం.లక్ష్మణ్, S/o గంగులప్ప, హిందూ, డోర్‌నెం.27/23, వసంతపేట, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.

...3వ రెస్పాండెంట్

నోటీసు

పై నెంబరు M.V.O.P. ని క్లయిమెంటు ఇన్సూరెన్స్ కోరి రాజశ్రీ కోర్టులో దాఖలు చేసి వుంటున్నారు. అట్టి M.V.O.P. లో మీరు హాజరగుటకు గాను 25/11/2022వ తేదీన వాయిదా వుంటున్నది. సదరు వాయిదా నాడు ఖుద్దున గానీ, వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో తెలుపుకొనవలసి వుంటున్నది. లేనియెడల మీ పరోక్షములో ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 25/11/2022.

సి.గుర్రప్పయాదవ్

అడ్వకేట్,

ప్రొద్దుటూరు.

చౌకదుకాణం బియ్యం పట్టివేత

ఎర్రగుంట్ల :నగర పంచాయతీ పరిధిలోని దొండపాడు రస్తా నుంచి వేంపల్లి రోడ్డుకు పోవు దారిలో బుధవారం తెల్లవారుజామున గూడ్స్ ఆటోలో తరలిస్తున్న 22 బస్తాల సబ్సిడీ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సిఐ మంజునాథరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేశామన్నారు. ఆటోడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. చాంద్‌బాషా అనే వ్యక్తికి చెందిన రేషన్ బియ్యమని విచారణలో తేలిందన్నారు. రేషన్ బియ్యాన్ని పులివెందులకు తరలిస్తున్నట్లు నిందితులు చెప్పారని అన్నారు.

అవగాహనతోనే హెచ్ఐవి, టిబి నిర్మూలన

ప్రజాశక్తి - జమ్మలమడుగు

హెచ్ఐవి, టిబి వ్యాధులను అవగాహనతోనే నిర్మూలించవచ్చని ఎపివివిపి జమ్మలమడుగు ఆస్పత్రి మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ బి.పుల్లయ్య పేర్కొన్నారు. పట్టణంలోని సబ్ జైల్లో ఉన్న ఖైదీ లకు బుధవారం హెచ్ఐవి, టీబీ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఖైదీలకు హెచ్ఐవి రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఐసిటిసి కౌన్సిలర్ వి.ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ ఎపి రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టర్ జివిఎస్ నవీన్‌కుమార్ ఆదేశాల మేరకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గర్భిణి హెచ్ఐవి రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. జమ్మలమడుగు ప్రభుత్వా సుపత్రిలో లింక్ ఎఆర్‌టిలో ఉచితంగా మందులు ఇస్తున్నామని తెలిపారు. హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.సూర్యనారాయణ రెడ్డి, జైలర్ హర్షవర్ధన్‌రెడ్డి, టిబి పర్యవేక్షకులు పి.చంద్రశేఖర్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రామచంద్ర, ఎస్. రవిశంకర్, టిబి ఆరోగ్య సంరక్షకులు సునీల, కాంపౌండర్ పి.పద్మావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ పుల్లయ్య

డిసిసిబిలో విరివిరిగా రుణాలు : సిఇఒ

ప్రజాశక్తి - వేంపల్లె

జిల్లా కో-ఆపరేటివ్ సహకార బ్యాంకుల్లో రైతులకు, ప్రజలకు విరివిరిగా రుణాలు మంజూరు చేస్తున్నట్లు డిసిసి బ్యాంకు సిఇఒ రాజేంద్రకుమార్ తెలిపారు. చింతలమడుగు పల్లె సహకార సొసైటీ కార్యాలయాన్ని, సహకార బ్యాంకును బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి రుణాలు, డిపాజిట్లపై మేనేజర్ బాలాజీరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిఇఒ మాట్లాడుతూ కడప సహకార బ్యాంకులో రూ.2000 వేల కోట్లు మేరకు రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. డిపాజిట్లు మాత్రం రూ.500 కోట్లు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. వేంపల్లెతోపాటు జిల్లాలోని ఆయా డిసిసి బ్యాంకులో రైతులకు బంగారు రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. రైతులు, ప్రజలు ఫిక్సెడ్ డిపాజిట్ చేయాలని కోరారు. మహిళాలకు స్వయం సహకార రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఒక్కో మహిళ సంఘానికి రూ.20 లక్షల వరకు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. డిపాజిట్లు పెంచేందుకు ఈనెల 14 నుంచి గడపగడపకు కడప బ్యాంకు అను నినాదంతో ప్రతి ఇంటికెళ్లనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో చీఫ్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, వేంపల్లె డిసిసి బ్యాంకు మేనేజర్ బాలాజీరావు, అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, సోసైటీ అధ్యక్షుడు యల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, చింతలమడుగుపల్లె సొసైటీ సిఇఒ రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న సిఇఒ రాజేంద్రకుమార్

యువకుడికి 'ఆదరణ' చేయూత

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

మైదుకూరులోని వినాయకనగర్ ఉండే మిరపకాయల చిన్న కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నాడు. వైద్యం కోసం సహాయం కోరగా.. ఆదరణ సేవా సంస్థ సభ్యులు మైదుకూరు మండలంలోని జివి సత్రం శ్రీరామ్ నగర్ లో ఉండే కొరిగం శివయ్య, లక్ష్మీ దంపతుల కుమారుడు గురు వివణ్ పుట్టినరోజు సందర్భంగా రూ.2వేల నగదును ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, నియాజ్, నెమలయ్య, అబ్దుల్ పాల్గొన్నారు.

యువకుడికి నగదు అందజేస్తున్న సేవా సంస్థ సభ్యులు

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు పట్టణంలోని పుట్టపర్తి నారాయణాచార్యుల శాఖ గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రేడ్-1 గ్రంథాలయాధికారి టి.తిరుపతమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 14న వ్యాసరచన పోటీలు, 15న డ్రాయింగ్,16న చెస్ పోటీలు,17న కవి సమ్మేళనం, సెమినర్లు, రచయితల సందేశాలు, 18న క్విజ్ పోటీలు, 19న స్పీచ్ కాంపిటేషన్, 20న బహుమతుల ప్రదానం ఉంటాయన్నారు. వారోత్సవాల్లో నిర్వహించే వివిధ పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని ఆమె కోరారు.

ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని 5,6 వార్డు సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు వైసిపి పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి దూదేకుల కుళాయిబాషా తెలిపారు. గత వారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 6 వార్డులో ఉన్న ప్రజలు రోడ్లు, వీధి దీపాలు, పైప్‌లైన్ నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి దృష్టికి తెచ్చారన్నారు. ఇందుకు ఆయన స్పందించి అధికారులతో చర్చించి నిధులను కేటాయించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.20 లక్షల వ్యయంతో పట్టణంలోని 5,6 వార్డులలో పనులు చేపట్టామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఎమ్మెల్యే ముందు ఉంటారని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం రోడ్లను నాణ్యత లేకుండా వేయడంతో అవి జలమయం అయ్యాయని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లికార్జున్, విజయ్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

రేకులషెడ్డు నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని లక్ష్మీపేట సాయిబాబా దేవాలయ ఆవరణలో రేకుల షెడ్డు నిర్మాణానికి విశ్వనాథపురానికి చెందిన ఇరగంరెడ్డి కార్తీక్‌రెడ్డి బుధవారం రూ. లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి డి.గురివిరెడ్డి కార్తీక్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం గురివిరెడ్డి మాట్లాడుతూ అడగ్గానే దేవాలయ అభివృద్ధికి ఆర్థికసాయం చేసిన కార్తీక్‌రెడ్డికి అభినందనలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కార్తీక్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎంపిపి గురివిరెడ్డి

రూ.13 లక్షలతో అంగన్వాడీ భవనం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మల్లెపల్లె పంచాయతీ లింగాలదిన్నెపల్లెలో రూ.13 లక్షలతో అంగన్వాడీ భవనాన్ని నిర్మించనున్నారు. ఆ మేరకు బుధవారం ఎంపిపి సి.వీరనారాయణరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వసతులతో కూడిన భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంఠ వైసిపి నాయకులు, అంగన్వాడీ కార్యకర్త సుజాత పాల్గొన్నారు.